స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోల్కొండ పత్రిక

సంపాదకుడు- ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 38 | హైద్రాబాద్ | 9-2-63 | శనివారం | 4 పేజీలు 7 నయాపైసలు

కర్నూలుజిల్లాలో రోడ్డురవాణా జాతీయీకరణ

హైద్రాబాద్, ఫిబ్రవరి 8

కర్నూలుజిల్లాలో రోడ్డురవాణా 1963 ఏప్రిల్ నుండి జాతీయం చేయబడుతున్నది. ఈ జిల్లాలో వివిధరూట్లపై ఆర్.టి.సి. 288 బస్సులు నడిపించగలదు.

ఈ జిల్లాలో రోడ్డురవాణా జాతీయీకరణ రెండు దశలలో జరుపబడుతుంది. తొలిదశలో ఈ జిల్లాలోగల మొత్తం 128 రూట్లలో నాన్నేషనల్ పర్మిట్ రూట్లపైనే బస్సులు నడుపుతుంది. కర్నూలు ఎమ్మిగనూరు ఆదోనిలోని ఆర్.టి.సి. డిపోలు ఈ రూట్లపై 124 బస్సుల నడుపుతవి. 1963 అక్టోబర్ లో మిగతానగం రూట్లపై 104బస్సులు సర్వీసులో నడుపుతవి.

ఆభరణాల రూపంలోనే బంగారానికై గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఆభరణాల రూపంలోగల బంగారం నిలువలను గురించి ప్రభుత్వానికి తెలియచేయవలసిన గడువు నేటి ఫిబ్రవరి 28 వ తేదీ వరకూ పొడిగించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. బంగారంయొక్క విలువను నిర్ణయించడంలోనూ, వివరాలు సేకరించడంలోనూ, వాస్తవికమైన యిబ్బందులు కొన్ని వున్నందున ప్రభుత్వం పై విధంగా నిర్ణయం చేసిందనీ బంగారం కంట్రోలు నిబంధనలమేరకు కలిగివున్న నిలవలను యింత వరకూ ప్రకటించనివారు తమ శ్రేయస్సు దృష్ట్యా గడువు దాటక ముందు తెలియచేయాలని ప్రభుత్వం తెలుపుతున్నది.

ఇరాక్‌లో సైనిక విప్లవం; ప్రధాని కాశిం హత్య?

ఒలింపిక్ క్రీడల నుండి ఇండోనీషియా బహిష్కరణ

క్రిందటేటి జకార్తా సంఘటనల ఫలితంగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కార్యవర్గ నిర్ణయం

లాసాన్నే (స్విట్జర్లాండ్), ఫిబ్ర 8

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కార్యవర్గం నిన్న రాత్రి సమావేశమై కాలనిర్ణయం లేకుండా ఒలింపిక్ క్రీడల నుండి ఇండోనీషియాను బహిష్కరించింది.

వాల్గవ ఆసియా క్రీడోత్సవాల సందర్భంగా తయారైన గొడవల కారణముగా ఇండోనీషియాను ఒలింపిక్ క్రీడల నుండి బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకోబడిందని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు ఆవెరీ బ్రుండేజ్ (అమెరికా) ప్రకటించాడు. తరువాత తిరిగి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ యీ బహిష్కరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకొనే వరకూ ఇండోనీషియా ఒలింపిక్ క్రీడల్లో పాల్గొనేవీలులేదన్న మాట.

ఈ నిర్ణయం గురించిన వ్యాఖ్యానం చేయుటంలో ఇండోనీషియా ఒలింపిక్ కమిటీ గుర్తింపునుఅంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిరాకరించడము. ఇలా ఒక దేశాన్ని ఒలింపిక్ క్రీడల నుండి బహిష్కరించడము ఇదే తొలిసారి. గత ఆగస్టులో ఇండోనీషియాలో జరిగిన క్రీడోత్సవాల సందర్భంగా ఫార్మోజా, ఇజ్రాయిల్‌లను ఇండోనీషియా ఒలింపిక్ కమిటీ బహిష్కరించిన మీదట భారత ప్రతినిధి వర్గము అకేపణ తెలుపడం దానిపై ఇండోనీషియాలో భారత వ్యతిరేక ప్రదర్శనలు జరుగడం పారకు తెలిసినదే.

ఆసియా క్రీడా నిబంధనలకు వ్యతిరేకముగా క్రిందటేడు జరిగిన ఇండోనీషియా ఒలింపిక్ కమిటీ వారు ఫార్మోజా, ఇజ్రాయిల్ లనుబహిష్కరించి నందున అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఇండోనీషియాపై యీ చర్య తీసుకున్నట్లు ఆవెరీ బ్రుండేజ్ తెలిపాడు. జరిగిన దానికే కాదు, జరుపబడిన పద్ధతి వల్ల కూడా ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందన్నాడు.

గత రాత్రి జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కార్యవర్గ సమావేశానికి భారత దేశము తరపున క్రిందటేడు జకార్తాకు వెళ్ళి ఇండోనీషియన్ల దౌర్జన్యానికి గురైన శ్రీ గురుదత్ సోంధి కూడా హాజరైనాడు.

ఆదాయపుపన్ను నాల్గవ వాయిదా చెల్లింపు

బొంబాయి, ఫిబ్ర 8

1961వ సంవత్సరపు ఆదాయపు పన్ను చట్టములోని 207 వ సెక్షను మేరకు 1963-64 మదింపు సంవత్సరానికిముందుగా చెల్లించవలసిన పన్ను వాటిలోవాయిదా మొత్తము 1963 మార్చి 1 వవ తేదీలోగా చెల్లించాలి. ఈసందర్భములో ఆదాయపు పన్ను అధికారులు ఉత్తర్వులు పంపినవారు అరవవాలను తామే సంపాదించి దాని ప్రకారము పన్ను చెల్లించదలచే తప్పమిగిలినవారు 1963మార్చి 1 వవ తేదీలోగా పన్ను చెల్లించాలి. ఇతర వివరాలకు క్రింద చిరునామాకు వ్రాయాలి: పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, ఆదాయపు పన్నుశాఖ, బొంబాయినగరం. ఆయకార్ భవన్, క్వీన్స్ రోడ్డు.

కొలంబో రాజ్యాల మరో సమావేశం

తమ ప్రతిపాదనల్ని చైనా ఆమోదించనిచో సంభవ మౌతుందని ప్రిన్స్ నరోదం ప్రకటన

కలకత్తా, ఫిబ్ర 8

కొలంబో ప్రతిపాదనల్ని చైనా మొత్తముగా ఆమోదించనిపక్షాన తీసుకోదగిన అనంతరచర్యను ఆలోచించేందుకు కొలంబో తటస్థరాజ్యాలు మళ్ళీ సమావేశము కావాల్సిఉంటుందని కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహనౌక్ నేడు విలేకరులతో ముచ్చటిస్తూ అన్నారు.

ప్రిన్స్ నరోదం తుఉయండరడం విమానాశ్రయము నుండి విమానములో మాండలేవెళ్ళారు. అక్కడినుండి ఆయన పెకింగ్ వెళ్ళుతారు. పెకింగ్‌లో తాను చైనా నాయకులతో చర్చలుజరిపే సమయములో కొలంబో ప్రతిపాదనల్ని వారు ఆమోదించేట్లు ప్రయత్నిస్తానని ప్రిన్స్ నరోదం అన్నారు.

అయితే చైనా ఆమోదానికి అనుకూలముగా కొలంబో ప్రతిపాదనలు మార్చే అవకాశము ఉందా అన్న ప్రశ్నకు నరోదము జవాబుయిస్తూ యిలామార్చుతూపోతే యీ పద్ధతికి అంతమేఉండదనీ చివరకు అప్రతిపాదనల ప్రయోజనమే నష్టమౌతుందనీ అన్నారు.

మీరుచేసే ప్రయత్నాలు ఫలిస్తాయన్నవమ్మకము మీకుంటా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఎక్కువ నమ్మకము లేదుగాని తాను నిరాశపడడము లేదని ప్రిన్స్ నరోదము అన్నారు.

నరోదము సిహనౌక దంపతుల 15దినాల భారత పర్యటన నేటితో ముగిసింది. కాంబోడియా ప్రత్యేక విమానములో వారుమాండలేవెళారు. కాంబోడియాఅధిపతిఫిబ్రవరి12నాటికి పెకింగ్ చేరుకోగలనని తెలియజేశారు.

విమానాశ్రయములో నరోదము దంపతులకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ పద్మజానాయుడు, పి.డబ్ల్యు.డి మంత్రి శ్రీ కె.ఎస్.దాస్‌గుప్త, అధికార అనధికార ప్రముఖులు వీడ్కోలిచ్చారు.

ఆర్. టి. సి. క్రికెట్ క్లబ్

జాతీయ రక్షణ నిధికి వెయ్యి రూపాయల విరాళం

హైద్రాబాద్: ఫిబ్ర 8

శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ క్రికెట్ క్లబ్ తరపున 11వ వార్షిక అటల పోటీలు జరిగిన సందర్భముగా వెయ్యి రూపాయలు జాతీయ రక్షణ నిధికి విరాళముగా సమర్పించబడింది.

ఆహూతులకు విందు చేయకుండాను, బహుమతులకు వస్తువులకు బదులు సర్టిఫికెట్లు పాడడము ద్వారాను మిగిల్చిన ధనము వెయ్యి రూపాయలు నిధికి ఇవ్వబడిందన్న మాట. ఈ వెయ్యిలో కలిసి యిప్పటికి ఆర్. టి. సి. క్రికెట్ క్లబ్ వారు రూ. 8725లు రక్షణ నిధికి యిచ్చినట్లయింది.

ఈ క్రికెట్ క్లబ్ తరపున సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వడానికి కూడా పూనుకొనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఎం. జాషిం హుస్సేన్ తెలిపాడు.

రిపబ్లిక్ డే నాటి అమ్మకపు మంత్రా రక్షణాని ధికే

అఖిలభారత పారిశ్రామికప్రదర్శనం స్టాల్ హోల్డర్‌ల కృషికి కార్యదర్శి శ్రీ దయాకరశాస్త్రి అభినందనలు



హైద్రాబాద్, ఫిబ్ర 8

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో పాల్గొన్నస్టాల్ హోల్డర్లంతా తమ మొత్తం అమ్మకము ధనములో కొంత కాకాన్నే కాక రిపబ్లిక్ దినోత్సవమునాటి మొత్తం అమ్మకం ధనాన్ని రక్షణ నిధికియిచ్చి జాతీయావసరానికి తమతోడ్పాటు నిచ్చినందుకు ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ దయాకర శాస్త్రి తమ కృతజ్ఞతల్ని తన నివేదికలో తెలియ జేశారు.

వినియోగదారులకు ఉత్పత్తి దారులకు ఒక అయోజనాన్ వ్యవస్థగా అఖిల భారతపారిశ్రామిక ప్రదర్శనరాష్ట్రీ పారిశ్రామిక ప్రగతికి, గృహ పరిశ్రమలు, చేతి వృత్తుల పోషణానికి సాయపడుతూ ప్రజలు పరిశ్రమలు, కళాకారులకు ప్రయోజనకరముగా రూపొందుతున్న అరిశాన్నీ నేడు బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా ఎగ్జిబిషన్ సొసైటీగౌరవకార్యదర్శి శ్రీ వి. దయాకరశాస్త్రి తన నివేదికలో విపులపరిచారు.

దేశం నలుమూలలనుండి పరిశ్రమలు యీ ప్రదర్శనలో పాల్గొన్నాయనీ ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు కూడా చేయూత నిచ్చాయనీ ఆయన తెలిపారు. చిన్నతరహా పరిశ్రమలకు ఒక విభాగాన్ని కేటాయించి తక్కువ అద్దెలకు స్టాల్సు యివ్వడము ద్వారా ఎగ్జిబిషన్ సొసైటీ కళాకారుల్ని పోత్సహిస్తున్నదని ఆయన చెప్పారు.

పారిశ్రామికరంగంలో ప్రధానంగా జేజేతవస్త్రపరిశ్రమలు, మిల్లువస్త్రపరిశ్రమలు కూడా ప్రదర్శనానికి ఒకవిలువ తెచ్చుకొనుగోలుదారులకు ప్రయోజనాన్ని అందజేసినట్లయినదేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలు కూడా ప్రదర్శనలో తమ పెవిలియన్లు యేర్పాటు చేసి విజ్ఞాన ప్రచారానికి తోడ్పడ్డాయనీ యీసారిదక్షిణప్రాధాన్యం కూడా ప్రతి అంశంలోనూ వెల్లడించడానికి జరిగినకృషి ప్రశంసనీయమని శ్రీ దయాకరశాస్త్రి తమనివేదికలో ప్రస్తావించారు. సెంథటిక్ ఫ్రేగ్స్ ప్రాజెక్టువారు, తెలంగాణా బ్యాంకువారు యేర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన పెవిలియన్‌ల జాయన పేర్కొన్నారు. స్టేట్ బ్యాంకాఫ్ హైద్రాబాద్ స్టాలులో రక్షణ బాండ్లు, బంగారము బాండ్లనిధిపాలు ప్రయోజనాలు ప్రజలకు తెలుపరచడానికి కృషి సాగినందు కాయన అభినందించారు.

ఈ సారి ప్రదర్శనములో రక్షణ అవసరాల దృష్ట్యా నిపుణులను సాంకేతికులను సమీకరించుకొనే స్టాలు కూడా నిర్వహించబడింది. జవాన్లకు వస్తువులు సేకరించబడ్డాయి. హైద్రాబాద్‌నగర్ పౌరరక్షణసమితి కార్యాలు చేసినస్టాల్ లోలాటరీవిధానాలద్వారా జాదావు కేటు వసూలుచేసి రక్షణ నిధికి యివ్వబడుతున్నట్లు కూడా శ్రీ దయాకరశాస్త్రి పేర్కొన్నారు.

ఈ సారి ప్రభుత్వము నిర్వహించే రాలా ప్రదర్శనల్ని ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహించింది. ఈసారి కొత్త పరిశోధనలకు రెండు బహుమతుల్లో ప్రథమ బహుమతి విజయవాడలోని శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (ఎలక్ట్రికల్ ఇంజనీర్) పొందారు. రెండో బహుమతి రసాయనిక పరిశ్రమలో అభివృద్ధి సాధించగల ప్రెసిపిటేట్ వాషింగ్ అభివృద్ధి పద్ధతి కనుగొన్న శ్రీ కె. వి. ఎస్.ఆర్. ఆంజనేయులు (ఢిల్లీ)కి లభించింది. కళాకారులపోటీలో 146మంది పాల్గొన్నారు. కాగా ప్రదర్శనములో 10 వేలమందికి శిక్షణపొందారు.

యూవో సిస్టంతో ప్రిస్ట్రెస్డ్ కాంక్రీటు తయ్యారీ

కాంక్రీటును అధికబలమైన ఉక్కుతీగల సహాయముతో శాశ్వతముగా నొక్కి వుంచుటవలన దాని లక్షణములలోచాలాఅభివృద్ధి కనిపించునుశాశ్వతముగా కాంక్రీటును నొక్కి వుంచు పద్ధతినే "ప్రిస్ట్రెస్" అందురు. వస్తు తము""పోస్టుటెన్షనింగు" "ప్రిటెన్షనింగు అనురెండు ప్రధాన పద్ధతులు ద్వారా "ప్రిస్ట్రెసింగ్" చేయబడుచున్నది. నూతనముగా కనుగొనబడిన "యూవో" సిస్టమునందు పైనపదహారించిన రెండు పద్ధతులలోని లాభములను సమన్వయపరచి నష్టములును లేకుండా చేయబడింది.

ఈ పద్ధతిలో అత్యధికబలముగల ఉక్కుతీగెలను పెద్దదిమ్మలమధ్యలాగి బిగుతరముగా బంధించి వుంచుదురు. ఆ దిమ్మలమధ్యఅవసరమైన ఆకారముగల మోల్డులువుంచి కాంక్రీటును వానిలో నింపుదురు. కాంక్రీటు గట్టిపడిన తర్వాత ఉక్కుతీగెలను దిమ్మల నుండి కొద్దిగా వదులు చేయుదురు, అట్లు వదులు చేయునప్పుడు ఉక్కుతీగలు జారిపోకుండా కాంక్రీటువలన రెండు వైపులఉక్కుప్లేటులకు "అర్థకంభాకారము" గలఉక్కుసీలల తీగల చివరలను బిగించెదరు. అట్లుబిగించుటవలన "ప్రిటెన్షన్డ్" ప్రిస్ట్రెస్డ్ కాంక్రీటులకు గల సహజమైన దుర్లక్షణములువూర్తిగానివారించబడి ఉత్తమలక్షణములు ఆవిర్భవించబడినవి.

మనదేశంలో వ్యవసాయమునకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా చేయుటకును, టెలిఫోను, టెలిగ్రాము సౌకర్యములుకలిగించుటకును సంవత్సరమునకు వేలకొలదులు స్తంభములు కావలెను. ఇంతవరకు ఉక్కు స్తంభములనే వాడుచుండెడివారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితులు కారణముగా ఉక్కు స్తంభములు లభ్యమవుట లేదు. పాశ్చాత్య దేశముల్లో రెండవ ప్రపంచ యుద్ధానంతరము ఇట్టి అత్యవసర పరిస్థితులు యేర్పడినపుడు "ప్రిస్ట్రెస్డు" కాంక్రీటు స్తంభములను వాడుచుండిరి. ఉక్కుకన్నతక్కువ మలభసాధ్యమైనప్పుడు కూడా ప్రిస్ట్రెస్డు స్తంభముల వాడుకయే హెచ్చుగా వున్నవి. వాటిఖరీదు తక్కువ మన్నిక యెక్కువ. నూతన పద్ధతిలో కాంక్రీటుస్తంభములను రెండు భాగములుగా తయారు చేసి మరుమూల ప్రాంతములకుకూడా తేలికగా రవాణా చేసి అద్భుత రెండు భాగములను కలపి ఒక స్తంభముగా తయారు చేసి ఉపయోగించుటకు వీలు వున్నది.

"ప్రిస్ట్రెస్డు" కాంక్రీటుతో తయారు చేసిన స్లీపరులు చాలా కాలముగా పాశ్చాత్య దేశముల్లోరైలు పట్టాలు బిగించడానికి వాడుచున్నారు. ఇప్పుడు మనకు కావలసిన వస్తువులు ఇతర దేశములపై ఆధారపడకుండా మన దేశంలోనే తయారు చేసుకొనవలసిన అవసరములు యేర్పడినవి. ఈపరిస్థితులలో "ప్రిస్ట్రెస్డు" కాంక్రీటుకన్నా ఉత్తమమైన ప్రత్యామ్నాయ మార్గములేదు "యూట్రో" సిస్టమ్ ప్రకారము తయారు చేసిన వస్తువులవలన కల్గును. "ప్రిస్ట్రెసిడు" కాంక్రీటు వస్తువులు తయారు చేయుటకు అవసరమయిన పరికరములు యితర దేశముల నుండి దిగుమతి చేసుకొనే అవసరము లేదు. ఈ నూతన పద్ధతిలో మన దేశములో సులభముగా దొరకు పరికరములు ఉపయోగించుటకు తగినట్లుగా యేర్పాట్లు అమర్చబడినవి.

విప్లవ ప్రభుత్వ అధిపతిగా కల్నల్ అబ్దుల్ కరీం ముస్తఫా

బగ్దాద్, ఫిబ్ర 8

ఇరాక్‌లో సైనిక విప్లవంజరిగి ప్రధానిఅబ్దుల్ కరీంకాశిం హత్య చేయబడినాడు. రాజ్యాధికారాన్ని విప్లవ కమిటీ వారు లాగుకొని కల్నల్ అబ్దుల్ కరీం ముస్తఫా సర్వసేనానిగా నూతన ప్రభుత్వ అధిపతిగా ప్రకటింపబడినాడు.

ఈ సైనిక విప్లవ వర్గాలు ఈక్షణ అనుకూలురని భావించబడుతున్నది. ఇరాక్ ప్రధాని కాశిం భవనాన్ని ఫిరంగులు చుట్టుముట్టినాయని పైనుండి విమానాల ద్వారా గుండ్లవర్షం కురిపించబడి ధ్వంసంచేయ బడినటులు తెలుస్తున్నది.

కల్నల్ ముస్తఫా వయస్సు 86 సంవత్సరాలు. ఇతను పూర్వం పారాట్రూప్ ఆఫీసర్‌గాపనిచేశాడు. రాజకీయ కారణాలచేత రెండు సంవత్సరాల క్రితం ఉద్యోగంనుండి తొలగించబడినాడు.

ఇరాక్ అంతటానేటి మధ్యాహ్నం 3 గంటల నుండి కర్ఫ్యూ ప్రకటించబడింది. ఇరాక్ సరిహద్దులు విమానాశ్రయాలు మూసివేయబడినవి.

ఇరాక్‌లో నేటి ఉదయము నుండి సైనిక విప్లవం సాగుతున్నట్లు బగ్దాదు రేడియో ప్రసారము చేసింది. ఇరాక్ రక్షణ మంత్రిత్వశాఖభవనం, ప్రధాని జనరల్ కరీంశాసిం భవనము జాతీయం చేయబడ్డాయి.

ఈ ఉదయంనుండి యీ అసాధారణ పరిస్థితి ఏర్పడిందనీ ఇది సైనిక విప్లవమని బగ్దాద్ రేడియో ప్రకటించింది. అరబ్ జాతీయ గీతాల కార్యక్రమాన్ని మధ్యలో ఆపివేసి బాగ్దాద్ రేడియో ఈవిప్లవ వార్త ప్రసారము చేసింది.

ప్రధానికి వ్యతిరేకముగా విప్లవం చేసిన సైనికులు బగ్దాద్ కు 60 మైళ్లదూరాన దక్షిణంగాఉన్న హబ్బానియా విమాన స్థావరాన్ని వశపరచుకున్నారనీ, ప్రభుత్వాన్ని ఇరాక్ విప్లవజాతీయసంఘం వశపరచుకున్నదనీ బాగా రేడియోలో ప్రకటించబడింది.

ఇరాక్ విద్యార్థుల జాతీయ ఫెడరేషన్ విప్లవాన్ని బలపరిచింది.

నేటి విప్లవములో ప్రధాని జనరల్ కాశిం హత్య చేయబడినట్లు బగ్దాద్ రేడియో మరో ప్రసారంలో తెలియచేసింది.

విప్లవానంతరము విప్లవకమిటీవారు కల్నలు అబ్దులుకరీం ముస్తాఫాను జాతీయసేనల సర్వసేనానిగా నియమించారట.

మాజీ ప్రభుత్వానికి అనుకూలురైన చేనానులనందర్నీ లొంగిపోవాల్సిరిదిగా ప్రకటన జరిగిరిది. అరబ్ సమైక్యతకు తాము పాటుపడుతామని విప్లవ కమిటీ తెలిపింది విప్లవానంతరం రేడియోలో ఉత్సాహ గీతాలు, యుద్ధసంగీతం ప్రసారము చేయబడ్డాయి. బగ్దాద్ రేడియోను విప్లవకారులు స్వాధీనం చేసుకున్నారు. నాల్గు నెలల సంవత్సరాలకితం జనరల్ కాసిం ఇరాక్ రాజకిరీటంపై విప్లవాన్ని లేకెత్తించి కైరోలో రాజు ఆతని ప్రధాని నూరెస్సైద్‌ను చంపాడు. కాసిం వాయత్వంలో ఇరాక్ బగ్దాద్ కూటమినుండి వైదొలగింది. రష్యా చైనాతో సన్నిహితత్వాన్ని పెరపించి బ్రిటిష్ సామ్రాజ్యం పొందిన తమ కైరోకూటమిని బ్రిటన్‌తో తగాపడింది. జనరల్ కాసిం వయస్సు 49 సంవత్సరాలు వృత్తిరీత్యా సైనికుడు ప్రభుత్వాధినేతగా తన్ని హస్తగతం చేసుకొనేవరకు ఆతనికి రాజకీయ అనుభవం లేకుండెను. అరబ్ జాతీయతకారకు కృషిచేశాడు. ఇజ్రాయిల్‌తో గర్షణ పడ్డాడు. పాశ్చిమ కూటాలతో కాంక్రీటుస్నేహ పెరపాడు. 1959 ఒక సర్వాయం తరువాత హత్య ప్రయత్నం జరిగింది. ఇప్పుడుజరగడంనుండిబయటపడ్డాడు.

కాశ్మీర్ విభజన పథకంపై ఆలోచన?

జీలం, చీనాబ్ నదులు, టిట్వాల్, హండల్ అడవులు పాకిస్తాన్‌కు ఇచ్చేట్లు చర్చలు?

కరాచీ, ఫిబ్రవరి 8

ఇండియా-పాకిస్తాన్ ప్రతినిధివర్గవాయకులు సర్దార్ స్వర్ణ సింగ్, భూటోలు నేడు అరగంటసేపు విపుల చర్చలు జరిపిన తరువాత ఇండియా తరపు ఏ గురు, పాకిస్తాన్ తరపున ఆరుగురు నిపుణులు కాశ్మీర్ సమస్యా పరిష్కార వివరాలపై చర్చలు ప్రారంభించారు. చర్చలు ఏమార్గంలో సాగాల్సిందీ యీ నిపుణులకు తెలియచేయబడిందట.

ఢిల్లీలో అప్పచేయబడిన దళ నుండి యీ చర్చలు ప్రారంభించబడ్డాయనీ ప్రస్తుతము ప్రాథమికాంశాల స్థాయి దాటి వివరాల స్థాయికి చర్చలువచ్చాయనీ పాకిస్తాన్ ప్రతినిధివర్గ సభ్యుడొకడు తెలిపాడు.

కాశ్మీర్ వివాదపు రాజకీయ పరిష్కారమార్గంగా కాశ్మీర్ విభజనకు చెందిన ఒక పథకాన్ని ఇండియా తలపోస్తున్నట్లు తెలిసిందని దాని వివరాలకై పాకిస్తాన్ వేచిఉందనీ పాకిస్థానీ వర్గాలు నేడన్నాయి.

ఢిల్లీ చర్చల సందర్భముగా యీ కాశ్మీర్ విభజన పథకాన్ని ఇండియా సందిగ్ధముగా సూచించిందట. బహుశా ఇప్పటిచర్చల్లో నేడో రేపో ఆపథకము వివరాలుబయటపెట్టబడగలవని ఆశింపబడుతున్నది.

ఈకాశ్మీర్ విభజనపథకం వార్తను అధికారవర్గాలు లిఖితాధువపరచలేదు.

కొన్ని పాకిస్తాన్ వర్గాలు నేడు వెల్లడించిన ప్రకారము కాశ్మీర్ విభజనపథకము వివరాలు ఇలా ఉన్నాయి:

(1) కాశ్మీర్‌లోని ఉరీ, రాజౌరీ, కర్గిల్ జిల్లాలు టిట్వాల్, హండల్ అడవులు పాకిస్తానుకు లభిస్తాయి. (2)బారమూలాకూడా పాకిస్తానుకు చెందుతుంది. కిషన్‌గంగానది. పూంచేర్ చెరువు కూడా పాకిస్తానుకు లభిస్తాయి.

దీనివల్ల జీలం, చీనాబ్ నదులపై పాకిస్తానుకు పూర్తి అధికారం చిక్కుతుందనీ టిట్వాల్, హండల్ అడవుల కలపఅంతా పాకిస్తాన్‌కే దక్కుతుందనీ తెలుస్తున్నది.

శ్రీనగర్ నుండి లేకు సప్లయి కీలక స్థానమైన దార్స్ ప్రాంతము యిండియాకు రాగలదట.

ఈ పథకము పై జాన్ ప్రతిక అసంతృప్తినే వెల్లడించిరది.

ఏమైనా జమ్మూ-కాశ్మీర్ జనాభా ప్రాతిపదిక, పాకిస్తాను ఆర్థిక ప్రయోజనాలు, ఆధారముగా కాశ్మీరీయులు అంగీకరించనే విభజన పథకాన్నే పాకిస్తాను అంగీకరించగలదని పాక్ వర్గాల వారంటున్నారు.

కాశ్మీర్ పరిష్కారానికి ముందుగా కాక తర్వాతనే పాక్- ఇండియా దళాలు వైదొలగాలని నిరూపాక్ వర్గాలు కోరుతున్నాయి.

నేడు ఇండో పాకిస్తాన్ కాశ్మీర్ చర్చలు స్టేట్ కాన్ఫరెన్సు పక్షాన కూడా పారిశ్రామికమైనాయి. మహ్మదలీబిన్నా సమాధిపై కూడా ప్రతినిధివర్గ బాయకుడు స్వర్ణ్ స్వర్ణసింగ్ పుష్పగుచ్ఛము ఉంచారు. (బేగం మహ్మదలీని చనిపోయిన పాకిస్థాన్ విదేశాంగమంత్రి) ఆయన సమాధివద్దనుండి.

బగ్దాదు కొలిపాయుకున్న సంవత్సరం పులు సమ్మేళనాలు జరిగితే ఢిల్లీలో మార్చి నాల్గవ వేదిక ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు తరచు సమావేశమౌతాయి.

వేలం పాట

మల్లీలు — సిద్దెంబర్ బజార్ వద్ద
భవనము — ఉస్మాన్ గంజి వద్ద

10-2-63 (ఆదివారము)

ఉ॥ 11-00 గం॥ — మల్లీలు
సా॥ 2-00 గం॥ — భవనము

వేలం షరతులు

1. నియమిత మొత్తమునకు వేలంపాట మొత్తమునకు సమీపములో ఉన్న యెడల వేలంపాట వెంటనే ఖాయంచేయబడును.
2. ఆఖరి వేలం విషయములో, ఎక్కువ మొత్తము పాడిన పాటదారు కొనుగోలుదారుగా భావింపబడును.
3. కొనుగోలుదారు వేలంపాట మొత్తములో బాల్గవ వంతు నగదు వెంటనే యజమానికి చెల్లించి, వానినుండి రసీదుపొందవలెను.
4. కొనుగోలుదారు 5% కమిషన్ మరియు రు. 200/- లు ప్రకటన చార్జీలు క్రింద మెసర్స్: షా అండ్ కం. అక్షనీర్స్‌కు చెల్లించవలెను.
5. షా అండ్ కం, అక్షనీర్సు వారి పరిశోటు, ఏ వ్యక్తియొక్క పాట అంగీకరించుటలోను, నిరాకరించుటలోను పూర్తి అధికారములకలదు.
6. కొనదలచినవారు వేలమునకు ఉంచబడిన భవనములను 9-2-1963 తేదీలోగా తనఖీచేసి యాజమాన్యపు హక్కును స్థిరపరచుకొనవలెను.
7. కొనుగోలుదారు వేలంపాట మొత్తములో మిగతా మూడు వంతులు వేలంపాట తేదీనుండి రెండు వారములలో చెల్లించి, సదరు అస్తినికాని లేక ఆమె పేర రిజిష్టరు చేయించుకోవలెను. లేనియెడల ధరావత్తు పైకము వాపసు ఇవ్వబడదు.
8. కొనుగోలుదారు, వాని నివాసము కొరకు ఇల్లును వెంటనే స్వాధీనము చేసుకోదలచిన యెడల అందులో కాపురమున్నవారిని ఖాళీ చేయించుటలో అతనే బాధ్యత వహించవలెను.
9. కిరాయివామాలు కొనుగోలుదారుపేట ట్రాన్స్‌ఫర్ చేయబడును.
10. ప్రతి ఆస్తిని వేలం చేయుటకు ఒక గంట వ్యవధి మాత్రమే ఇవ్వబడును. పాట పాడదలచినవారు సకాలములో వేలమును స్థిరపరచుటకు తోడ్పడవలెను.

నోటు:- డాక్యుమెంట్లు పరిశీలన కొరకు మా కార్యాలయములో గలవు.

సంప్రదించండి:-

షా అండ్ కం. అక్షనీర్స్
సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్
లిబర్టీ రోడ్, హిమాయత్ నగర్
హైద్రాబాద్ ఫోన్. 86848

దర్శించండి:

ప్రదర్శనం

2 రోజులు మాత్రమే

(Ex 68-69)

ఆర్.కె. నెహ్రూ తూర్పు ఐరోపా దేశాల పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

కొన్ని తూర్పు ఐరోపా రాజ్యాల సమ్మైత్రాన్ని పర్యటనకయి ఈ నెల 14వ తేదీన విదేశాంగ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.కె. నెహ్రూ ప్రయాణ మవుతున్నారు.

శ్రీ ఆర్.కె. నెహ్రూ తొలుత బెల్‌గ్రేడ్ వెళ్లి అచ్చటనుండి బుడాపెస్టు, ప్రాగ్, ప్రేగ్‌లకు వెళ్లి ఢిల్లీకి మార్చి 2వరకు వస్తారు.

.....

తిరుపతిలో ఒక కంసాలి వద్ద బంగారం పట్టుబడి

తిరుపతి, ఫిబ్ర 8

తిరుపతిలో ఎక్సయిజు అధికారులు ఫిబ్రవరి 5న ఒక కంసాలి నుండి 41 గ్రాముల బంగారాన్ని స్వాధీన పరచుకున్నారు.



తలిక వాయిదాలు

అదనపు ధర లేకుండా..

ఉషా

నేడమ్మబడు అత్యధిక జనాదరణీయ మైన పంషా

జే ఇంజనరింగ్ వర్క్స్ లిమిటెడ్ కలకత్తా

సంప్రదించండి:-

సహకార్ లాలాజీ

గన్ ఫౌండ్రీ హైదరాబాద్ నిజాంషాహీ రోడ్ హైదరాబాద్ బిక్కుడుపల్లి హైదరాబాద్ రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్ మహాత్మా గాంధీ రోడ్ సికింద్రాబాద్ మెకరంజాపోషాలోడ్ వరంగల్ పెట్రోల్ పంపు వద్ద మెదక్

పండిత డి.గోపాలాచార్యులవారి

అరుణ

స్త్రీల ఆరోగ్యభాగ్యాలకు

ఆయుర్వేదాశ్రమం

2 వ వారం

మద్రాసు ఫిల్మ్‌సిటీ అసోసియేషన్ మొదటి లిపాయిలు పొందినది

ప్రగతి ఆర్టు ప్రొడక్షన్స్:

మా బాబు

కొత్తవింటు (తెలుగు)

దా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, రమణారెడ్డి.

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాదు

ఆటలు: 2.00, 7.30, 10.30

18 వ సంయుక్త వారం

సారథి స్టూడియోస్.

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ

దీపక్ సెలెక్టు

హైదరాబాద్ లోకారం

ఆటలు: 2.00, 7.30, 10.30.

—నవయుగ.

శుభకృత్ సం॥ మాఘ బ॥ పాడ్యమి రా 9.17 ముఖ తె 5.58 సా వ 5.10 మొ: 6.52 వరకు (శాలివాహన శకము: 20-11-1884) 9-2-1968 శనివారము

"తమయును దమమును సత్యము, నమేయమహిమాస్పదంబు లన విందుము ధర్మములం దెల్లను నభివర్ణ్యములవి హృద్గతి భేదన ప్రౌఢంబుల్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 ఫిబ్రవరి 1968

శనివారము

ఆచార్య సూక్తిముక్తావళి

—(0)—

కేంద్రప్రభుత్వమంత్రి వర్యులు శ్రీమాన్ టి.టి. కృష్ణమాచార్యుల వారు

కొత్త ఢిల్లీలో కేంద్ర విద్యుచ్ఛక్తి, జల సంపద బోర్డు ముప్పదియైదవ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవము గావించుచు చేసిన ప్రసంగము పత్రికలలో ప్రకటితమైనది. ఆచార్యుల వారు యింతకు పూర్వము కేంద్రమంత్రి వర్గములో ఆర్థిక మంత్రి గాను, యితర శాఖల మంత్రిగాను పని చేసి యుండిరి. కొన్ని నెలల క్రిందటి వరకు వారు శాఖారహిత మంత్రి గా నుండిరి. ఇప్పుడు వారు రక్షణ శాఖలో సమన్వయ మంత్రిగా నున్నారు. ఈ విధముగా యిన్ని బాధ్యతలను నిర్వహించిన ఆచార్యుల వారివద్దనుండి బాధ్యతాయుతమైన ప్రసంగమును ప్రజలు ఆశించుటలో ఆశ్చర్యము లేదు. కాని యే కారణమువలననో ఆచార్యుల వారు యీ సమావేశములో హేతుబద్ధమైన ప్రసంగమును చేయుటకు బదులుగా మాటలతో సాములు గావించినారు. ఇది చాల సంతాపకరమైన సంగతి.

శ్రీమాన్ ఆచార్యుల వారు యీ ప్రసంగములో విమర్శించని విషయము యేమియును లేదని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు. కేంద్ర మంత్రివర్గమును, రాష్ట్రమంత్రివర్గమును యీ ప్రసంగములో వీరు విమర్శించినారు; ప్లానింగ్ కమిషన్ మీద కొంత దుమ్మెత్తి పోసినారు; ప్రభుత్వ శాఖల మీద నిప్పులు చెరగినారు; సహచరులైన కేంద్ర మంత్రులను అసమర్థులుగా చిత్రించినారు. తమ క్రిందనున్న శాఖనుగూడ అతి కఠినముగా చీవాట్లు పెట్టినారు. ఇన్ని విమర్శలు గావించిన ఆచార్యుల వారు "లీల గుడి మ్రింగు వానికి లింగ మెంత" అన్నట్లుగా రాష్ట్రమంత్రివర్గాల మీద దాడిచేయుటలో యెవరికిని విస్మయము కలిగించలేదు. ఈ విధముగా హేతువాదానికి, వివేకానికి దూరమైన వీరి ప్రసంగము బాధ్యతగలవారు చేయదగినదిగా లేదని చెప్పుటలో యెంతమాత్రమును సంశయించవలసిన అవసరములేదు. స్వపక్ష, పరపక్ష నిర్ధూమధూములుగా ఆచార్యుల వారు విజృంభించుటలో యేదో అంతరార్థముండక తప్పదు.

జలము, విద్యుత్తు యే ప్రాంతములో మన్నప్పటికిని అది సమష్టి భారతజాతి స్వత్వమని ఆచార్యులవారు ఒక సూక్తి మౌక్తికమును జారవిడచినారు. ఆచార్యులవారి మనసులోనున్న విషయము యీ సూక్తిముక్తికమువలన తెలిసికొనుటకు వీలు కలుగుచున్నది. కృష్ణా-గోదావరీ నదీజలాల విషయమై ఆంధ్రప్రదేశ్ అభ్యర్థనలు వీరు తమ దృష్టిలో నుంచుకొని యింత హంగామా గావించినారని తోచుచున్నది. ఆచార్యులవారి విజృంభణకు మరొక కారణము కన్పించుటలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని విషయాలలో అన్యాయము జరిగినది. తమ రాష్ట్రానికి కావలసిన పనులు చేయించుకొనుటలో ఆచార్యులవారు చూపించిన చాకచక్యము అందరికి తెలిసియే యున్నది. తమ రాష్ట్రప్రయోజనాలు యెంత ముఖ్యమైనవో యితర రాష్ట్రాల ప్రయోజనాలు గూడ అంతే ముఖ్యమైనవని శ్రీమాన్ ఆచార్యులవారు గ్రహించకపోవుట దురదృష్టకరమైన సంగతి.

నిజమే: జలము; విద్యుత్తు యెక్కడ నున్నప్పటికిని అది భారతజాతి స్వత్వమే. కాని యివి యేప్రాంతములోనున్నవో ఆ ప్రాంతపు ప్రజల అవసరాలను మొట్టమొదట తీర్చవలసి యుండును. ఇది అత్యంత సహజమైన, న్యాయబద్ధమైనసంగతి. నదీజలాలు తమ ప్రవాహప్రాంతపు ప్రజల అవసరాలు తీర్చిన తరువాత యితర ప్రాంతాల వినియోగానికి తప్పక ఉపయోగించుకొనవలసినదే. కాని యీ ప్రవాహ ప్రాంతాల ప్రజల అవసరాలను తీర్చక వానిని యితర ప్రాంతాలకు తరలింపజూచుట ఘోరాతి ఘోరమైన అన్యాయము. తమ ప్రాంతములో ప్రవహించు జలాలను స్థానిక ప్రాజెక్టులకొరకు వినియోగించుట సర్వవిధాల సమర్థనీయమైన విషయము. తన్నుమాలిన ధర్మము ప్రపంచములో ఉండజాలదు. ఈసంగతిని కుశాగ్రబుద్ధియైన శ్రీమాన్ ఆచార్యవారు గమనించకపోవుట అత్యంత శోచనీయమైనది. ఏదో మనసులో పెట్టుకొని అందుకు అనుగుణమైన సూక్తులను ప్రవచించుట యెంత మాత్రమును న్యాయము, వివేకము కాజాలదు.

—

సర్వీసునుండి శ్రీ పి. కె. దాస్ బర్తరఫ్

తేజ్‌పూర్ మాజీ డిప్యూటీ కమిషనర్

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

తేజ్‌పూర్ మాజీ డిప్యూటీ కమిషనర్ శ్రీ పి. కె. దాస్‌ను ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసునుండి తొలగించారు.

గత అక్టోబరులో చైనా దురాక్రమణ యుద్ధసందర్భంగా శ్రీ దాస్ తన పదవీబాధ్యతలన్ని వదిలివేసి పరారీ అయ్యాడన్న నేరంపై సస్పెన్షన్‌లో ఉంచబడ్డాడు. ఇక అతడు ప్రభుత్వోద్యోగాలు నిర్వహించడానికి సమర్థుడు కాడని రాష్ట్రపతి నిశ్చయించినందున అతనిని ఐ. ఎ. ఎస్. నుండి తొలగించారని హోంశాఖ ప్రకటించింది. శాంతిభద్రతలదృష్ట్యా శ్రీ దాస్‌కు సంజాయిషీ అవకాశాన్ని రాష్ట్రపతి నిరాకరించారు.

—

బోటు ప్రమాదంలో ఆరుగురి మృతి

కాన్పూర్, ఫిబ్ర 8

ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలో నందన్ గడ్డవద్ద శాలిపదిహేనవది మంది సభ్యులు గల కుటుంబం ప్రయాణము చేసే బోటు మునిగిపోయి ఆరుగురు మరణించారు.

హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అండమాన్స్ సందర్శన విశేషాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అండమాన్స్‌కు వెళ్ళేముందు ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూనవ్వుతూ "కాలాపానీ"కి పంపటానికి మీ రేంచేయలేదే! అని అడిగారట. శ్రీ శాస్త్రిగారి 80 ఏండ్ల చిన్నాయన ఇదే ప్రశ్న వేశారట. "మంత్రులకు వేయని శిక్ష నీకు పడిందే?" అని.

అండమాన్ దీవులు అంత అందముగా, అంత ఆకర్షకముగా, అంతగా వృత్త సంపదతోనిండి ఉంటాయని కేంద్ర దేశీయాంగమంత్రి తలంచలేదు. భారతదేశము గర్వింపదగినవానిలో అండమాన్ దీవులు ఒకటని ఆయన వర్ణించారు.

అండమాన్, నికోబార్ దీవులు బంగాళాఖాతములో ఏవో చిన్నచిన్న భూభాగాలుగా కనిపించవచ్చు అయితే అవి మొత్తము 384 దీవులు. వాటి వైశాల్యం 8,915 చ. మైళ్ళు. ఢిల్లీ వైశాల్యానికి అరు రెట్లు ఎక్కువ.

వాటిలో బ్లెయిర్ రేవు అనే అధునాతన పట్టణముంది. ఇదే వాటి ముఖ్యపట్టణం. జాల్ నికోబార్‌లో తరతరాలుగా భద్రపరచబడిన ఆదిమవాసుల ఉత్తమ సంస్కృతిని అక్కడ చూడ గలుగుతాము. ఈ దీవులలో కేంద్ర దేశీయాంగమంత్రి మూడు రోజులు పర్యటించినపుడు ఈ రెండు ప్రదేశాలనే ఆయన దర్శించారు.

బ్లెయిర్ పట్టణం

బ్లెయిర్ రేవు దీర్ఘకాలముగా పేరులో ఉన్న పట్టణము. ఆపట్టణము కొండలపైన యేర్పాటు చేయబడి, అడవులతో నిండి ఉంటుంది. దాని చుట్టూ దట్టమైన నీలిరంగులో ఉండే (దిన్నె పల్లరంగని (శాలా) కాలిరేవటముగూడా జరుగుతుంది) సముద్రజలాలు ఆవరించి ఉంటాయి. ప్రథమములో ఈపట్టణానికి 1868 పోరాటములో పాల్గొన్న విప్లవకారులను పంపేవారు. ఆతర్వాత వేరస్థులను అక్కడకు పంపటం జరిగింది. అయితే ఇప్పుడు అది చాలా అభివృద్ధి చెందిన పట్టణము. అక్కడ ఇటుకరాళ్ళదొరకనందున ఇండ్లను కొయ్యతో కట్టుకుంటారు.

అది ఉష్ణప్రాంతం. అయితే సముద్రముమీదనుండి చల్లనిగాలి వీస్తుండటముతో అక్కడ చాలా హాయిగా ఉంటుంది. పెద్దగా వర్షాలు కురుస్తుంటాయి. సంవత్సరానికి 125అంగుళాలు వర్షము పడుతుంది. అయితే అక్కడ నేల తడితడిగా చిత్తడి భూమిగా ఉండదు. సంవత్సరము పొడుగునా అది ఆ వచ్చని కొండలు, చెట్లు చేమలతో చూడముచ్చటగా ఉంటుంది.

బ్లెయిర్ పట్టణంలో ఆదిమవాసులు లేరు ఆపట్టణ జనాభా సుమారు 14,000 వీరందరూ చాలా వరకు ప్రధాన భూభాగమునుండి వెళ్ళిన వారేగ. ఆదిమవాసులలో ఓంగీ, జర్వా అన్నవి ప్రధాన జాతులు. ఆ జాతులకు చెందినవారు ఎక్కడో అడవులలో ఒంటరిగా ఉంటారు. వీరిలో రెండవ జాతివారు ఇప్పటికీ ప్రతికూలముగానే ఉంటారు.

ప్రధాన భూభాగమునుండి శాముదూంమై పోయామని అక్కడి ప్రజలు నవగుతుంటారు అయితే అక్కడకు వారానికొకసారి విమానము వెళ్ళుతుంది. ప్రతి ఏడు రోజులకు ఒకసారి ఒక నౌక ఆరేవును దర్శిస్తుంది.

ముఖ్యమైన వ్యక్తులు ప్రముఖులు ఆ దీవులను దర్శించటమన్నది చాలా అరుదు అందుచేతనే కేంద్రదేశీయాంగ మంత్రిని ఆహ్వానించటానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. 1964 లో జాక్సరు లా కేంద్రప్రసాద్ ఆదీవులలో పర్యటించిన తర్వాత శాలివెట్ మంత్రి వాటిని దర్శించడము ఇదే మొదటిసారి. ప్రజలు తమ గృహాలను దుకాణాలను గొప్పగా అలంకరించారు. మార్గముపైన స్వాగత తోరణాలు యేర్పాటు చేయబడినవి. శ్రీశాస్త్రి గారును ప్రజలు ప్రతిగౌరవానికి ఆ పేరారు "జై హింద్," "భారతమాతకి జై" అని పెద్దపెట్టున కేకలు వేశారు.

ఆదీవులకు చేరుకున్న తర్వాత శ్రీ శాస్త్రి వీర్ సావర్కార్ వంటి విప్లవకారులను బంధించిన జైలు లను దర్శించారు. ఇప్పుడు ఆ భవనాన్ని ప్రభుత్వ ఉద్యోగులకు హాస్టల్ గా ఉపయోగిస్తున్నారు.

ఆతర్వాత దేశీయాంగమంత్రి గోవింద వల్లభ్ పంత్ పేరుతో నిర్మించబడిన ఆసుపత్రిని, శ్రీ నెహ్రూ పేరట యేర్పాటు చేయబడిన మంచినీటి కొలమును ప్రారంభోత్సవం జరిపారు. అక్కడ స్థిరనివాసము యేర్పరచుకొన్నవారిని కొందరినిగూడా ఆయన కలుసుకున్నారు. ప్రభుత్వము వారికి ఐదు ఎకరాలు మాగాణి భూమిని ఐదు ఎకరాలు కొండ భూమిని, వాగళ్ళు, ఎద్దులు, విత్తనాలు కొనుక్కొటానికి కొంత రొక్కాన్ని ఇచ్చివారు అక్కడ స్థిరనివాసము యేర్పరచుకోటానికి సహాయము చేసింది.

సలహా సంఘం

స్థానిక పరిపాలనలో తమకు ఏమీ సంబంధములేదని ఆదీవులకు సంబంధించిన దేశీయాంగమంత్రి సలహాసంఘం సంవత్సరానికి రెండుదఫాలు ఎక్కడో దూరముగా ఉన్న ఢిల్లీలో సమావేశమవుతుందనీ, అక్కడివారు మనస్సులో బాధపడుతుంటారు.

చీఫ్ కమీషనర్‌కు స్థానికముగా ఒక సలహా సంఘము ఉంటుందనీ, ప్రజలకు ఆర్థిక, సాంస్కృతిక, సాంఘిక, పంచాయితీ కార్యక్రమాలను యేర్పాటు చేయుటలో అది సహాయపడుతుందనీ, కేంద్రదేశీయాంగమంత్రి ఈ పర్యటనలో ప్రకటించారు.

కలవను పైకిలాగే కార్యకలాపాలను దర్శించటానికిగాను దేశీయాంగ మంత్రి ఆదీవులలో లోపలిప్రదేశాలకు గూడా వెళ్లారు. అండమాన్, నికోబార్ దీవులలో దాదాపు సగభాగం అడవులతో నిండివుంటాయి.

కార్ నికోబార్ సందర్శన

శ్రీ శాస్త్రి కార్ నికోబార్ మరెండు మార్లు దర్శించారు. ఒకసారి విమానము మీద అక్కడకు వెళ్ళారు; రెండవ మారు అండమాన్స్ నుండి వెళ్ళుతూరిగా దాన్ని దర్శించారు. దేశీయాంగ మంత్రికి స్వాగతమివ్వటానికి అక్కడ ప్రజలందరు, సుమారు 8000మంది, విమానాశ్రయానికి విచ్చేశారు.

ఈ మూలనుండి ఆ మూలవరకు దట్టమైన అడవులతోను, కొండలతోను నిండివుండే అండమాన్ దీవులవలెగాక నికోబార్ దీవులు "యివిమొత్తం 19 వున్నాయి" నమట్టుగా పురిడి, కొబ్బరిచెట్లతో నిండి వుంటాయి. ఆ దీవికి చుట్టూ 40 మైళ్ళ పొడవున రోడ్డు వుంది. సముద్రగట్టులో సగడవు దీవులు కనిపిస్తాయి.

మత్తు కలిగించే వాతావరణం

అక్కడి వాతావరణం మత్తుకలిగించేరీతిగా వుంటుంది. అక్కడి ప్రజల అలవాట్లు, జీవిత విధానంలో దీని ప్రభావం గోచరిస్తుంది అక్కడి ప్రజలు ప్రతి విషయాన్ని తేలికగా తీసుకునే స్వభావం గలవారు ఆ దీవులలో విరివిగా పండే కొబ్బరి కాయలతో వారు వంశపారంపర్యమైన జీవితాన్ని గడుపుతారు. వారి అవసరాలుగూడా చాలా కొద్ది. ఫేస్ పౌడర్, టూత్ బ్రష్ వంటి వస్తువులను వారు ఇప్పుడిప్పుడే వాడటం ఆరంభించారు. ఆ దీవులలో దాదాపు ఆనారోగ్యం అరుదూలేదని నేరాలు లేవనిచెప్పాలి క్రిందటి సంవత్సరము దాదాపు నేరాలేమి లేకపోవడంతో కొంతమంది పోలీసులను హిందీ బోధకు నియమించారు.

అక్కడ భూ సమస్య ఏదీలేదు ఒక జాతి వారందరూ భూమినంతా సమష్టిగా ఉపయోగించుకుంటారు. ఒక కుటుంబంగా పనిచేస్తారు వారి స్వంత కృషితోనే వారు పాఠశాలలను, ఆసుపత్రులను, రోడ్లను నిర్మించారు. "నవాయుర్" అంటే వారికి గిట్టదు.

వారికి స్వంతభాష వుంది. అయితే పరోషంతో హిందీ నేర్చుకుంటున్నారు. దేశీయాంగ మంత్రి వారిని కలుసుకున్నారు; వారి క్రీడను మందూక యుద్ధాన్ని ఉత్సాహంతో గమనించారు. తమకు యింకా ఎక్కువగా పాఠశాలలు, అధ్యాపకులు పుస్తకాలు కావాలని వారు కోరారు.

—

కొండ మీద నుండి బస్సు పడి 28 మంది మృతి

రియోడిజనేరియో, ఫిబ్ర 8

ఒక కొండ చివరి నుండి నిండుగా ఉన్న బస్సు పడి పోయిన ప్రమాదములో 28 మంది చనిపోయారు. ఈ బస్సు యీ ప్రమాదానికి గురికావడానికి లారీతో ఢీకొనడం కారణమైంది. రియోడిజనేరియో కి 125 మైళ్ళ దూరాన యీ ప్రమాదం జరిగింది.

—

నిజామాబాద్ జిల్లాలో రూ. 2½ లక్షలకుపైగా లభ్యం

హైదరాబాద్, ఫిబ్ర 8

నిజామాబాదు జిల్లాలో జాతీయ రక్షణ నిధికి 1968 ఫిబ్రవరి 2వ తేదీ వాటికి రూ. 21,00,656-32 పైచిలుకొక్కం, 2084 గ్రాములు, 450 మిల్లిగ్రాముల బంగారం విరాళముగా లభించింది.

—

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి

హైదరాబాద్, ఫిబ్ర 8

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశంలోగా ప్రకటించినట్లు 1968 ఫిబ్రవరి 20వ తేదీ బుధవారం ఉ॥ 11 గంటలకు కాక ఉ॥ 8 గంటలకు జరుగుతుంది.

మశూచి నివారణకు టీకాలు

ప్రతి ఒక్కరూ నిర్బంధంగా వేయించుకోవాలన్న నిబంధన

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

కొన్ని ప్రాంతాలలో అంటువ్యాధిగా ప్రబలుతున్న మశూచి వ్యాధిని నిరోధించేందుకు ప్రజలకు నిర్బంధంగా టీకాలు వేయాలనీ, యిందుకుగాను సవరించబడిన భారతరక్షణ నియమావళిలోని నిబంధనను వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఈ వ్యాధి ప్రబలముగా రావడము కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖకుఆందోళన కలిగించింది. వీలైనంతక తక్కువ కాలంలో యీ వ్యాధిని అదుపులో పెట్టేందుకు గట్టి చర్యలుతీసుకోవాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలనుకోరింది.

నిర్బంధంగా టీకాలు వేసేందుకు అధికారమిచ్చే చట్టము లేకపోవడము మశూచి వ్యాధి నివారణకు అడ్డంకిగా పరిణమించిందని కొన్ని రాష్ట్రాలు భావించాయి. అందువల్ల యిందుకు సంబంధించిన కొత్త శాసనాన్ని చేయవలసిందని లేదా 1897 నాటి అంటువ్యాధుల నిరోధక చట్టాన్ని తిరిగి అమలులో పెట్టవలసిందని రాష్ట్రాలకు సలహా యివ్వడమయింది

మశూచి, ఇతర వ్యాధులను నిరోధించేందుకు ప్రజలకు నిర్బంధంగా టీకాలు వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారమిచ్చేందుకు వీలుగా భారత రక్షణ నియమావళిని సవరించారు. అనిబంధన క్రింద, అంటురోగులను దూరముగా వుంచేందుకు కూడా ప్రభుత్వానికి అధికారముంది. ఈ సవరించిన నియమావళి క్రింద జారీ అయిన ఉత్తర్వులను ఉల్లంఘించిన వారికి జరిమానాతోనూ, లేదా జరిమానా లేకుండానూ ఒక సంవత్సరైలు శిక్ష విధించ వచ్చు.

అత్యవసర పరిస్థితి పేరు చెప్పి, మశూచి నిర్మూలన కార్యక్రమాన్ని ఆపవద్దనీ లేదా మందకొడిగా సాగించే యత్నం చేయవద్దనీ రాష్ట్ర ప్రభుత్వాలను ప్రత్యేకంగా హెచ్చరించారు. ఈ యేడాది యీ వ్యాధి ప్రబలముగా వచ్చే సూచనవుంది కాబట్టి, జాతీయ మశూచి నిర్మూలన కార్యక్రమము క్రింద పెద్దఎత్తున టీకాల ఉద్యమాన్ని నిర్వహించ వలసిందని రాష్ట్రాలకు సలహా యివ్వడమయింది

....—

విషవాయువు పీల్చి ముగ్గురి మృతి

వారణాసి, ఫిబ్ర 8

సాహుపూర్ లో నిన్న పాహుకెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్ల సంస్థకు చెందిన సోడాయాష్ ప్లాంటులోని ఒక బాయిలర్ శిథిలమవ్వడంవలన విషవాయువు పీల్చి ముగ్గురు తనిపోయారు, 27 మంది అబ్బురపడ్డారు.

—

నిజాంకు చెందిన 18వేల ఎగరాల స్థలం కార్పొరేషన్ స్వాధీనం

మురికివాడల నిర్మూలనకై వసతివాడల నిర్మాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 8

నిజాం ప్రయివేట్ ఎస్టేటుకు సంబంధించిన నగరంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఏడువందలాల్ని త్వరలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వాధీనం చేసుకోనున్నది.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి, కమిషనర్ శ్రీ లోకనాథం యీ ప్రదేశాల్ని పరిశీలించారు- ఇవి మొత్తం 17890 చదరపుగజాల వైశాల్యము కలిగి మరగట్టాపోట్, జియాగూడా, పంచిబురజ్, ఖల్వత్ ముబారక్, తుడిఖాన్, కమాన్ ఎలిజిబేగ్, లిహాతన్ ఫరీరూన్‌జా ప్రాంతాల్లో ఉన్నాయి.

ఈ ప్రదేశాల్లో మున్సిపల్ కార్పొరేషన్ వారు మురికివాడలవారి సౌకర్యానికయి వసతివాడలు నిర్మిస్తారు.

మంగళ్ హాట్‌లోను కమాన్ ఎలిజిబేగ్‌లోనుకూడా పార్కు, ఆటస్థలాలు నిర్మించబడుతాయి.

—

కంసాలుల అఖిల భారత సమ్మేళనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఢిల్లీ కంసాలుల యూనియన్ నిన్న విడుదలించిన పత్రికా ప్రకటన ప్రకారం కంసాలుల అఖిల భారత సమ్మేళనం ఫిబ్రవరి 16, 17 తేదీల్లో జరుగుతుంది. బంగారం కంట్రోలు నిబంధనలు చర్చించ బడుతాయి.

కానిస్టేబుల్ పద దొంగ గడియారాల పట్టుబడి

బొంబాయి, ఫిబ్ర 8

నిన్న బొంబాయి కస్టమ్స్ అధికారులు దాదాపు 10 వేలు విలువచేసే 189 చేతి గడియారాలను ఒక కానిస్టేబుల్ వద్ద పట్టుకున్నారు. ఆ కానిస్టేబులు వాటిని ఒక వస్త్రపుబరలో తన గుండెలవద్ద దాచుకున్నాడట.

హోమీ సమావేశంనుండి ఇండియా వాకౌట్

కొలంబో ప్రతిపాదనల్ని చైనా ఆమోదించాలన్న భారత తీర్మానం చైనా ఒత్తిడిపై తొలగింపబడిన కారణం

హోమీ, ఫిబ్రవరి 8

ఇండియా-చైనాసరిహద్దువివాదంలో కొలంబో ప్రతిపాదనల్ని చైనాఆమోదించాలంటూ భారత ప్రతినిధి వర్గము తెచ్చిన తీర్మానాన్ని అజెండాను నిర్ణయిస్తున్న ఆఫ్రోఏషియా సంఘటన మహాసభ రాజకీయసంఘం ఉపసంహరించినందున నిరసనగా భారత ప్రతినిధివర్గం నిన్న వాకౌట్ జరిపింది.

ఈ ఆఫ్రోఏషియా సంఘటన సమావేశములో వివాదాస్పద విషయాలేమి చర్చించడములేదని భారత ప్రతినిధి వర్గం తీర్మానము వివాదాస్పదమైనదిగావున అజెండాలో చేర్చడము లేదనీ టాంగనీకా ప్రతినిధి లోకేముబాంకా చెప్పాడని భారత ప్రతినిధివర్గ నాయకుడు డా॥ గోపాల్ సింగ్ తెలియజేశారు. లోకేముబాంకా హోమీ సమావేశపు రాజకీయ పరంపరను అధ్యక్షుడు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు దివాన్ చమన్‌లాల్ యీతీర్మానము ఉపసంహరణ చైనాప్రతినిధి ఒత్తిడిపై జరిగిందని తెలిపారు. వివాదాస్పదవిషయాల్ని అజెండాలో చేర్చవద్దని తన సమావేశము అధ్యక్షుడు టాంగనీకా హోంమంత్రి ఆస్కార్ కంబోనా చెప్పినట్లు ముబాంకా అన్నాడట

